బ్యాంకు అధికారులతో సమావేశమైన రాచకొండ సీపీ సుధీర్‌బాబు

బ్యాంకులు భద్రతను పెంచుకోవాలి

రాచకొండ సీపీ సుధీర్‌బాబు సూచన

సిటీబ్యూరో, జనవరి 18 (నమస్తే తెలంగాణ): పొరుగు రాష్ట్రాలలో జరుగుతున్న బ్యాంకు దోపిడీలు, దొంగతనాలతో రాచకొండ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు నెరేడ్‌మెట్‌లోని కమిషనరేట్ కార్యాలయంలో శనివారం రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఆయా బ్యాంకు అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాయపర్తి, బీదర్, మంగళూర్‌లో జరిగిన బ్యాంక్ దోపిడీలు ఇక్కడ పునరావృతం కాకుండా బ్యాంకు అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్యాంక్ అంటే భద్రతన్న నమ్మకంతో ప్రజలు తమ కష్టార్జితాన్ని అక్కడ దాచుకుంటారని.. వారి నమ్మకాన్ని బ్యాంకు అధికారులు వమ్ము చేయవద్దని కోరారు. బ్యాంకుల వద్ద పెట్రోలింగ్ గస్తీని మరింత పెంచుతామన్నారు. పోలీస్ శాఖ ఎన్ని భద్రతా చర్యలు చేపడుతున్నా.. బ్యాంకులు పాటిస్తున్న లోపభూయిష్టమైన భద్రతా ఏర్పాట్లపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంకు అధికారులందరూ భద్రతా చర్యలను సమీక్షించుకోవాలని.. ప్రతి బ్యాంకు వద్ద సీసీ కెమెరాలు పని చేసేలా చూసుకోవాలని.. అంతేకాక పుటేజ్ బ్యాక్‌అప్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. దోపిడీ దొంగలతో పాటు సైబర్ నేరాలపై ఉక్కు పాదం మోపాలని.. ఇందుకోసం అత్యాధునిక సెక్యూరిటీ వ్యవస్థను బ్యాంకులు వాడాలని సూచించారు. ఈ సమావేశంలో భువనగిరి, ఎల్బీనగర్, మహేశ్వరం, మల్కాజిగిరి డీసీపీలు రాజేశ్ చంద్ర, ప్రవీణ్‌కుమార్, సునీతా రెడ్డి, పద్మజ, క్రైమ్స్ డీసీపీ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

సోషల్ మీడియా ద్వారా చేరువ

హైదరాబాద్, జనవరి 18 (నమస్తే తెలంగాణ): సోషల్ మీడియా ద్వారా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్) ప్రయాణికులకు అందుబాటులో ఉంటున్నదని దక్షిణ మధ్య రైల్వే జోన్ అధికారులు తెలిపారు. ఎక్స్, ఫేస్‌బుక్ వంటి డిజిటల్ మీడియా ప్లాట్‌ఫాంల ద్వారా రైళ్ల భద్రత, రక్షణ చర్యలు వంటి వాటిని ఎప్పటికప్పుడు పంచుకుంటున్నట్టు వెల్లడించారు. ప్రయాణికుల నుంచి ఎప్పటికప్పుడు ఫిర్యాదులు స్వీకరిస్తున్నట్టు చెప్పారు. ముఖ్యంగా అధికారులు, ప్రయాణికుల మధ్య ఉన్న అంతరాలను తొలగించడానికి సోషల్ మీడియాను వాడుకుంటున్నామని తెలిపారు.

భూ సమీకరణ.. నత్తనడక

ఓల్డ్ సిటీ మెట్రోలో ఇంక కొనసాగుతున్న ప్రక్రియ

ఇప్పటికీ 40మందికే చెక్కుల పంపిణీ

ఆచరణలోకి రాని హెచ్‌ఏఎంఎల్ ప్రణాళికలు

సిటీబ్యూరో, జనవరి 18 (నమస్తే తెలంగాణ) : పాత నగరం మెట్రో కోసం భూసేకరణ నత్తనడకన సాగుతున్నది. జనవరి మొదటి వారంలోనే కూల్చివేతలు మొదలుపెట్టాల్సి ఉన్నా.. భూములు ఇచ్చేందుకు జనాలు ముందుకు రాకపోవడంతో ప్రణాళిక గాడి తప్పింది. ఇప్పటికీ 40మందికే మాత్రమే భూ నిర్వాసితులకు పరిహారం చెల్లించగా.. మిగిలిన వందలాది భూ యజమానులతో ఇప్పటికీ సంప్రదింపులు సాగుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో హెచ్‌ఏఎంఎల్ ప్రక్రియ మరికొంత జాప్యం జరుగుతున్నది. మెట్రో ఫేజ్-2 విధివిధానాలను వెల్లడించిన క్రమంలో జనవరి నెలలో భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించామని మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి ప్రకటించారు. కానీ ఇప్పటికీ సేకరణ ప్రక్రియ సాగుతుండటంతో... కూల్చివేతలు ఇంకా పూర్తి స్థాయిలో మొదలు కాలేదు. రెండో దశ మెట్రో నిర్మాణంలో కీలకమైన ఎంబీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట మార్గంలో ఇప్పటివరకు 34 ఆస్తులను సేకరించి 40మందికి రూ. 20 కోట్ల పరిహారాన్ని చెల్లించారు. ఈ ప్రాజెక్టు కోసం వెయ్యికి పైగా ఆస్తులు ప్రభావిత జాబితాలో ఉన్నాయి. దీనికి పరిహారం సుమారు వెయ్యి కోట్లు పై మాటే ఉండగా భూసేకరణ ప్రక్రియలో వేగం పుంజుకోలేదు. ఏడున్నర కిలోమీటర్ల మేర నిర్మించే ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట మెట్రో విస్తరణలో ఆస్తుల సేకరణయే కీలకంగా మారిన నేపథ్యంలో అప్పటివరకు కూల్చివేతలను ప్రారంభించే అవకాశం లేదు. దీంతో ప్రాజెక్టు నిర్మాణ పనులు ఎప్పుడు మొదలుపెడతారనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

భూసేకరణ పూర్తి చేస్తే కూల్చివేతలు..

ఏడున్నర కిలోమీటర్ల మేర నిర్మించే ఎంజీబీఎస్-చాంద్రాయణగుట్ట వరకు మెట్రో విస్తరణను రూ. 2741 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్నారు. ఫేజ్-2 విస్తరణలో భాగంగా దాదాపు 1000కిపైగా ఆస్తులు ప్రభావితం అవుతున్నట్లుగా గుర్తించారు. ఇందులో ఇప్పటికే 40మంది భూ యజమానులు మెట్రోకు అంగీకారం తెలపడంతో... భూ యజమాన్య హక్కుల పరిశీలన తర్వాత 40మందికి చెక్కులను పంపిణీ చేశారు. మిగిలిన వారు కూడా త్వరగా ముందుకు వస్తే భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులు మొదలవుతాయి. అయితే ప్రభుత్వం భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేశామని, త్వరలోనే కూల్చివేతలు పూర్తి స్థాయిలో మొదలవుతాయని మెట్రో ఎండీ ఎన్‌వీఎస్ రెడ్డి పేర్కొన్నారు. కానీ క్షేత్రస్థాయిలో అందుకు భిన్నమైన పరిస్థితులు ఉన్నాయని భూములిచ్చేందుకు యజమానులు విముఖత వ్యక్తం చేయడంతోనే భూసేకరణ ప్రక్రియలో జాప్యం జరుగుతుందని సమాచారం.

చిక్కరు..దొరకరు..!

రోజుకో ట్విస్ట్ ఇస్తున్న దోపిడీ దొంగల ముఠా

అంచనాలకు అందకుండా పోలీసులకు సవాల్

సిటీబ్యూరో, జనవరి 18 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్‌లో కాల్పులు జరిగి మూడు రోజులవుతున్నా దోపిడీ దొంగలు ఇంత వరకు పోలీసులకు చిక్కకుండా సవాల్ విసురుతున్నారు. అసలు పేర్లు చెప్పలేదు. ఫోన్లు వాడలేదు. రెక్కీ నిర్వహించారు. బీదర్‌లో దోపిడీ చేసి.. హైదరాబాద్ మీదుగా పరారవ్వడానికి పథకం పన్నారు. అయితే, హైదరాబాద్‌లో కాల్పులు జరగడంతో ఇప్పుడు వారు కర్నాటక పోలీసులకు మాత్రమే కాకుండా హైదరాబాద్ పోలీసులకు కూడా మోస్ట్ వాంటెడ్‌గా మారారు. ఇలాంటి సంచలనాత్మక కేసుల్లో దూకుడు ప్రదర్శించి కేవలం గంటల్లోనే దొంగలను పట్టుకుంటారనే పేరున్న హైదరాబాద్ పోలీసులు కూడా చిక్కుముడి వీడక తల పట్టుకుంటున్నారు. దోపిడీ దొంగల ఆచూకీ చిక్కినట్లే అనిపించినా ఆ మరుక్షణంలోనే..అక్కడ ఎవరూ లేరని తేలుతున్నది. 10 బృందాలతో గాలింపు చేపట్టిన నగర పోలీసులు ఒకో రూట్‌లో ఒకో బృందం దొంగల కోసం వెతుకుతుంది. బీదర్‌లో ఏటీఎం దోపిడీ చేసి కాల్పులు జరిపిన దుండగులు హైదరాబాద్‌కు వచ్చి అఫ్జల్‌గంజ్ నుంచి రాయ్‌పూర్ వెళ్లేందుకు రోషన్ ట్రావెల్స్‌లో అమిత్‌కుమార్ పేరుతో టిక్కెట్ బుక్ చేసుకొని, యూపీకి చెందిన ఫోన్ నెంబర్‌ను ఇచ్చారు. అయితే ఈ అమిత్‌కుమార్ పేరుతో పాటు ఫోన్ నెంబర్ కూడా తప్పేనని పోలీసుల విచారణలో బయటపడింది. కొత్తగా దోపిడీ దొంగల ముఠా నాయకుడి పేరు మనీష్ అంటూ శనివారం మరో పేరు తెరపైకి వచ్చింది. సీసీ కెమెరాలలో అనుమానితుల ఫోటోలు సేకరిస్తూ వాటిని విశ్లేషిస్తూ గాలింపులో రంగంలోకి దిగిన పోలీసులు ముందుకు సాగుతున్నారు. దుండగులు ఫోన్ వాడలేదని భావిస్తున్నా, ఎక్కడో ఓ దగ్గర వాడేందుకు అవకాశాలు లేకపోలేదనే అనుమానంతో అఫ్జల్‌గంజ్ ప్రాంతంతో పాటు సికింద్రాబాద్ ప్రాంతంలోని సెల్‌ఫోన్ టవర్ల డంప్‌ను కూడా విశ్లేషిస్తున్నారు. కాగా బీదర్‌లో ఏటీఎం సిబ్బందిపై తుపాకీ కాల్పులు జరిపి దోపిడీకి పాల్పడిన దోపిడీ ముఠా పాత నేరస్థులని పనిగా పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే పక్కాగా రెక్కీ నిర్వహించి ఈ దోపిడీకి పాల్పడిన ముఠాకు హైదరాబాద్‌పై అవగాహన ఉండడంతో ఇటు నుంచి రాయ్‌పూర్ వెళ్లేందుకు వచ్చినట్లు పోలీసులు భావిస్తున్నారు. హైదరాబాద్‌లోని రూట్లపై కొంత అవగాహన ఉండడంతో తికమక లేకుండా నేరుగా సికింద్రాబాద్ వైపు వెళ్లి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

మద్యంతో పాటు నిందితుడిని పట్టుకున్న మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ పోలీసులు

మిలటరీ మద్యం విక్రయం.. మాజీ సైనికుడు అరెస్ట్

కుత్బుల్లాపూర్, జనవరి 18: మిలటరీ మద్యాన్ని విక్రయిస్తున్న మాజీ సైనికుడిని కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీసులు అదుపులోకి తీసుకొని 26 మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. శనివారం జరిగిన ఈ ఘటన వివరాలను మేడ్చల్ జిల్లా అధికారి షేక్ ఫయాజుద్దీన్ మీడియాకు తెలిపారు. కుత్బుల్లాపూర్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ పరిధి శ్రీరామ్‌నగర్ కాలనీకి చెందిన రిటైర్డ్ మిలటరీ అధికారి కాటమల నాగేందర్‌రావు(59) ఓ ప్రైవేట్ సంస్థలో సెక్యూరిటీగా పని చేస్తున్నాడు. కొంతకాలంగా మిలటరీ మద్యాన్ని విక్రయిస్తున్నాడు. ఈ మేరకు సమాచారం అందుకున్న మేడ్చల్ జిల్లా ఎస్‌ఓటీ పోలీసులు నాగేందర్‌రావు ఇంట్లో సోదాలు జరిపారు. మొత్తం 26 బాటిళ్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ దాడిలో టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ ఎస్.నర్సిరెడ్డి, ఎస్ఐ పవన్‌కుమార్‌రెడ్డి, సిబ్బంది సత్తార్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

సిటీబ్యూరో, జనవరి 18 (నమస్తే తెలంగాణ): వాహనదారులు నిర్లక్ష్యపు డ్రైవింగ్ విడనాడాలని.. బాధ్యతతో వాహనాలను నడుపాలని సికింద్రాబాద్ ఇన్‌చార్జీ ఆర్టీఓ యెర్రిస్వామి తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవంలో భాగంగా సికింద్రాబాద్ ఆర్‌టీఓ కార్యాలయంలో వాహనదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించగా.. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వాహన వినియోగం తప్పనిసరిగా మారిందన్నారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాల్సిందేనని కోరారు. నిర్లక్ష్యం డ్రైవింగ్‌తో ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్లు, ఏఎంవీఐలు పాల్గొన్నారు.

ఇష్టం లేని పెండ్లి చేశారని ఆత్మహత్య

రోషిణి

బంజారాహిల్స్, జనవరి 18 : ఇష్టం లేని పెండ్లి చేశారని మనస్తాపం చెందిన ఓ యువతి సెల్ఫీ వీడియో తీసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన ఫిలింనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. బీహార్‌కు చెందిన రోషిణి(20)కి గత సంవత్సరం అక్టోబర్‌లో పింటో బిశ్వాస్‌తో వివాహం జరిగింది. ఈ జంట నెల రోజుల క్రితం నగరానికి వచ్చి జూబ్లీహిల్స్‌లోని పద్మాలయ అంబేద్కర్ నగర్ బస్తీలో కాపురం పెట్టారు. అయితే పెండ్లికి ముందే ఓ యువకుడ్ని ఇష్టపడ్డానని.. ఈ విషయం తన తల్లికి చెప్పినా పట్టించుకోకుండా వివాహం చేశారని భర్తకు చెప్పగా ఆయన నచ్చజెప్పే ప్రయత్నం చేశాడు. ప్రేమించిన యువకుడిని మరిచిపోలేకపోతున్న రోషిణి శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ''నా ఆత్మహత్యకు ఎవరూ భాధ్యులు కారు'' అంటూ సెల్ఫీ వీడియో తీసుకొని ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పని నుంచి ఇంటికి వచ్చిన పింటో భార్య మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

విధులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా..

యశ్వంత్ సాయి

శేరిలింగంపల్లి, జనవరి 18: విధులు ముగించుకొని ఇంటికి వెళ్తున్న ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ రోడ్డు ప్రమాదం బారిన పడి మృతి చెందాడు. ఈ ఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఏలూరు రాణినగర్‌కు చెందిన పైడి యశ్వంత్ సాయి శంకర్(24) నగరంలోని హాఫీజ్‌పేట్‌లో నివాసముంటూ నానక్‌రాంగూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ సంస్థలో విధులు నిర్వర్తిస్తున్నాడు. శుక్రవారం రాత్రి కార్యాలయం నుంచి ద్విచక్రవాహనంపై ఇంటికి బయలు దేరిన యశ్వంత్‌సాయి గచ్చిబౌలిలోని ప్లాటినా భవనం వద్దకు రాగానే వేగంగా వచ్చిన డీసీఎం వ్యాన్ ఢీకొట్టింది. దీంతో తీవ్రగాయాల పాలైన యశ్వంత్‌సాయి అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు యశ్వంత్ మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ద్విచక్ర వాహనం ఢీ కొట్టగా..

శాంతి (ఫైల్)

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 18: రోడ్డు దాటుతున్న ఓ మహిళను అతి వేగంగా వచ్చిన ద్విచక్ర వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలై చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన ఘటన మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై సత్యకుమార్ వివరాల ప్రకారం బాబుల్‌రెడ్డినగర్‌కి చెందిన శ్రీను, శాంతి(35) భార్యాభర్తలు. వీరిద్దరూ కూలీలు. శుక్రవారం ఉదయం కాటేదాన్ లేబర్ అడ్డాకు వెళ్లిన శాంతి..అక్కడ ఎలాంటి పని దొరక్క పోవడంతో ఇంటికి బయలు దేరింది. ఈ క్రమంలో బాబుల్‌రెడ్డినగర్ ప్రధాన రహదారి దాటుతుండగా అదే సమయంలో దుర్గానగర్ నుంచి ఆరాంఘర్ వైపు వస్తున్న వాహనదారుడు శాంతిని ఢీకొట్టాడు. తీవ్ర గాయాల పాలైన ఆమెను వైద్యశాలకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న శాంతి శుక్రవారం రాత్రి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

జీహెచ్‌ఎంసీ టిప్పర్ ఢీకొట్టగా..

కవాడిగూడ, జనవరి 18: రోడ్డు దాటుతున్న వ్యక్తిని జీహెచ్ ఎంసీ టిప్పర్ ఢీకొట్టడంతో అక్కడిక్కడే మృతిచెందిన ఘటన దోమలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగింది. దోమలగూడ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి వివరాల ప్రకారం బండమైసమ్మ నగర్‌లో నివాసముండే డి.ముత్తయ్య(55) కూలి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. శనివారం ఉదయం 9 గంటల సమయంలో బండమైసమ్మ నగర్ చౌరస్తాలో రోడ్డు దాటుతుండగా లోయర్‌ట్యాంక్‌బండ్ నుంచి ఇందిరాపార్కు వైపు వెళ్తున్న జీహెచ్‌ఎంసీ టిప్పర్ ఢీకొట్టింది. దీంతో ముత్తయ్య తలకు తీవ్ర గాయాలు కాగా.. అక్కడికక్కడే మృతి చెందాడు. ముత్తయ్య కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దోమల్‌గూడ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్‌ను సీజ్ చేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. ఆఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-326945

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, వీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-326937

★సుశీల్ ఫౌండేషన్ ఓల్డేజ్ హోం: ఇంటి వాతావరణం, శాకాహార భోజనం, వ్యక్తిగత శ్రద్ధ, డాక్టర్, నర్స్, ఆయా, అటెండర్ సౌకర్యం. మియాపూర్, Hyd. 9030008981. NT-339216

TOURS & TRAVELS

★SKVM టూర్స్: Jan 26 & Feb 3rd మహా కుంభమేళా, కాశీ, అయోధ్య స్లీపర్ బస్; ఏప్రిల్ 28: నేపాల్ ముక్తినాథ్; Jun 6: శ్రీలంక. Ph: 7032000178. NT-338999

BUSINESS OFFER

★Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332. NT-337722

PLOT FOR SALE

★సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596. NT-326638

★సాగర్ హైవే ఫేసింగ్ HMDA ఫైనల్ అప్రూవల్స్‌తో ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ దగ్గరలో ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ లభిస్తుంది. 9959875653, 8688385598. NT-337373

★శ్రీ బాలాజీ రెసిడెన్సీ @ కేశంపేట, షాద్‌నగర్ DTCP & RERA Aprvd. లేఔట్ Plots గజం @ 10,666/- (పండుగ ఆఫర్: నెలకు 20 వేల EMIతో 50 నెలలు). 9949695027. NT-326927

★కమర్షియల్ Plots for సేల్: శ్రీశైలం హైవే ఫేసింగ్ @ కందుకూరు గేటెడ్ కమ్యూనిటీ Near ఫ్యూచర్ సిటీ, 4th సిటీ. Ph: 9849905169, 8008193643. NT-326643

★RERA/HMDA Approved Plots at Warangal H.W., Bibinagar (Near AIIMS), Bhongiri (Swarnagiri Temple), 80% bank loans. Ph. 98668 63345. NT-326625

★Residential Plots for Sale at Turkayamjal Near Tulip Grand Hotel, 5 Mints. Drive to Outer Ring Road, 100 Meters from Nagarjuna Sagar Main Road. Contact: 9100577007. NT-036

PLOT FOR SALE

★West Facing 200 yards at Suryanagar, Govt. Hospital, Second Bit Plot, 45K per yard. 9492198738. NT-326949

★Wanted Reg. clear Plot 300 Sq.yards Moinabad, Chevella. Genuine Seller may Contact: USA WhatsApp: 8153429593. NT-337384

PROPERTY FOR SALE

★Premium Land for Sale at Rajabollaram (V), Medchal (M). Suitable for Warehouse/Other Business. Surrounded by Warehouses, Furniture, Biscuit, Electronics & Detergent Manufacturing Factories, Next to 40 Feet Road. Land Area: 7 Acres, Price: 3.4 Crore per Acre. Contact: 9000630300. Key Distance: Medchal Checkpost: 9 Kms., Genome Valley: 14 Kms., Medchal Metro Station: 9 Kms., Shamirpet Metro Station: 10 Kms. & Karimnagar Highway: 4 Kms. NT-07916

HMDA PLOTS

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10 బండరావిరాల గేటెడ్ వెంచర్‌లో Premium Villa Plots కలవు. ఆ॥ డె॥ స్పాట్ రిజి॥ విత్ బ్యాంక్ లోన్. ఫోన్: 8464919899. NT-337776

PLOTS & LANDS FOR SALE

★చేవెళ్ల పరిసర ప్రాంతాలలో HMDA, DTCP, GP లేఅవుట్స్ నందు ''ఓపెన్ ప్లాట్లు'' మరియు ''వ్యవసాయ భూములు'' అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. Contact: 9000084422, 9848940940. NT-337725

LAND FOR SALE

★మన తెలంగాణలో కొల్లాపూర్-తిరుపతి హైవే మరియు బెంగుళూర్ హైవేలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో, 1/2 ఎకరం భూమి కేవలం 15 లక్షలు మాత్రమే. Ph: 9177619716. NT-337362

FLAT FOR SALE

★Jeedimetla, TSIIC Colony, Shapur Rd., New 2&3 BHK, 1000-1550 Sft. @ 5,500/- per Sft. Gym, Party Area, 100% Vastu, Power Backup. Ph: 9989225665, 8790738313. NT-326948

★2 BHK, 900 Sft. @ 45 Lks* F.No. 203, Car Parking, R.No. 9, VT Colony, *Saroornagar, Hyd*. Ph: 8374413247. NT-337784

★3 BHK Flat 1557 Sft. E/F in Gated Community 90L lumpsum with Amenities & Car Parking, Mallapur: 9492198738. NT-326949

FOR SALE

★Good Running Restaurant for Sale @ AS Rao Nagar with Equipments. Genuine Buyers Call: 9393123493, 7995900498. NT-329001

HOUSE FOR SALE

★G+2 133 yards West Facing Indp. House for Sale. Rents Receiving 60K pm. Price: 1.75 Crores. 9492198738. NT-326949

FOR SALE

సిటీలో కూకట్‌పల్లి, మియాపూర్, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, మోకిల్లా, Financial District చందానగర్, నానక్‌రాంగూడలలో GATED COMMUNITY లో Ready to Occupy అపార్ట్‌మెంట్స్ మురియు విల్లాలు 4000, 4500, 5500, 6500, 7500 Rs. for Sq.ft తో అతి తక్కువ ధరలకు Flat విస్తీర్ణం 1000 Sq.ft నుండి 5000 Sq.ft వరకు అందబాటులో కలవు. పైన పేర్కొన్న ఏరియాలలో ఇండిపెండెంట్ ఇల్లు కట్టుకొనుటకు 200, 300, 400 గజాల స్థలములు అందబాటులో కలవు. ఈ Flat లు కొన్ని మాత్రమే కలవు. కావలసిన వారు వెంటనే సంప్రదించగలరు.

✆ 9177993703
9390040288, 7207157771

WANTED

★500 Operators Female Vacancies in MNC Electronic Co. SSC, Sal: 15,000/- Walk in with Xerox SSC Memo, Adhar, 2 Photos & Bank A/c. SKSS # 209, SV Dharmakanta, 1st Floor, Opp: SBI Tukkuguda, Hyd. 7013243006 / 6309276070. NT-338998

★సాయిరామ్ మెస్‌లో పని చేయుటకు Asst. Master-1, Helpers+Cleaners-3 కావలెను. భోజన, వసతి సదుపాయం కలదు. Ph: 7702275062. NT-329002

WANTED FOR SCHOOL

★SAGE SCHOOL (CBSE Nursery to XI), Uppal Road, Medipally. Requires Experienced Administrators, Front Office Executives, Student Counselors, Accountant, Passionate Teachers for all Classes & Subjects including Pre-primary, Art, Computer, Financial literacy, Entrepreneurship, French, Spanish. Attractive Salary. Walk-in-interview from 18/01/25 to 20/01/25 from 9 am to 3 pm. Ph: 9010802229/ 9010802228, hr@sageschool.edu.in NT-327460

WANTED DRIVERS

★డ్రైవర్లు కావలెను. జీతం: 24,500/- + ప్రోత్సాహకాలు 15,000/- వరకు, 12 లక్షల వరకు ఆరోగ్య & ప్రమాద బీమా, 1,000 ముందస్తు చేరడం బోనస్, భోజనం మరియు వసతి కలదు. కాల్ చేయండి: 0404917099. NT-326950

INSURANCE

★స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి లేదా ఏజెంట్‌గా చేరడానికి సంప్రదించండి. ఫోన్: 9000543747. NT-337706

TO-LET

★Lalapet Housing Colony, Opp. Ram Theatre 2 BHK Flat No. 201, Krishna Nilayam, H.No. 12-1-4/24, 24 hrs. Water, Car Parking, with Small Family (Employees Only). Ph: 6281802696, 6281741944. NT-326935

CHANGE OF NAME

★I, NASEEMA, D/o. Abdul Azeem, R/o. 8-3-833/A/1 to 3, Usha Enclave, Navodaya Colony, Yellareddyguda, Hyderabad-500 073, have Changed My Name to GUJJULA MADHURI vide affidavit Dated 16/01/2025 at Hyderabad. NT-39222

FOR SALE

సిటీలో కూకట్‌పల్లి, మియాపూర్, మాదాపూర్, కొండాపూర్, గచ్చిబౌలి, మోకిల్లా, Financial District చందానగర్, నానక్‌రాంగూడలలో GATED COMMUNITY లో Ready to Occupy అపార్ట్‌మెంట్స్ మురియు విల్లాలు 4000, 4500, 5500, 6500, 7500 Rs. for Sq.ft తో అతి తక్కువ ధరలకు Flat విస్తీర్ణం 1000 Sq.ft నుండి 5000 Sq.ft వరకు అందబాటులో కలవు. పైన పేర్కొన్న ఏరియాలలో ఇండిపెండెంట్ ఇల్లు కట్టుకొనుటకు 200, 300, 400 గజాల స్థలములు అందబాటులో కలవు. ఈ Flat లు కొన్ని మాత్రమే కలవు. కావలసిన వారు వెంటనే సంప్రదించగలరు.

✆ 9177993703
9390040288, 7207157771

CHANGE OF NAME

★I, GANAPURAM SANJANA, W/o. Ganapuram Raju, R/o. H.No. 2-66, Tangutoor (V), Alair Mandal, Yadadri-Bhongiri District-508 101, TS. Changed My Name from GOSHIKA VIJAYA to GANAPURAM SANJANA. NT-337382

★I, SARITHA HARI KRISHNAN, W/o. Hari Krishnan, Age: 45 years, R/o. H.No. 4-43, 1st Floor, Boduppal, Medipally (M) M.M (D). My Son's Name is H.NITIN, D.O.B: 18/03/2017. I intend to Change of My Son's existing Name shall henceforth be known as H.VISHNUVARDHAN, S/o. Hari Krishnan. NT-337383

★I, N.SARITHA, W/o. N.Prabhakar Rao, Resident of Plot No. 16 and 17, Sneha Enclave, Bollarum, Secunderabad-500 010, have Changed My Name from THOTAKRISHNA SARITHA to NARSINGAM SARITHA after Marriage for all future Records purpose. NT-337792

★I, GUDDATI ANITHA, W/o. Guddati Satyanarayana, R/o. H.No. 7-3-138, Saraswathi Nagar, Bairamalguda, Hyderabad-500 079, Rangareddy District, Telangana. My Name was wrongly mentioned in Passport as GUDDATTI ANITHA, but the correct Name is *GUDDATI ANITHA* for all the Records purpose. NT-337793

LOST

★DHULIPUDI MURALIKRISHNA S/o. Dhulipudi Ramarao, R/o. 72 73, Gajularamaram-500 055. I Lost My Passport bearing No: M4356702 while travelling by Auto. If anybody found, Call: 7901062529. NT-339217

★I, R.T. MAHALAKSHMI, R/o. H.No. 8-2-401, Kummeriguda, Near Passport Office, Secunderabad, TG have Lost Original Sale Deed bearing Document No: 7947/1983, Registered at SRO Serilingampally, RR Dist., while shifting House from Kummeriguda to West Marredpally. If anybody found, Call me: 9885677385. NT-99590

★I, KUMPATI RAMCHARAN, S/o. Kumpati Ravi Kumar, R/o. Shiva Balaji Boys Hostel, Madhura Nagar, Shamshabad V&M, RR Dist., TG. That I Lost My Original (1) SSC Memo: 2016125072, (2) Original TG Electric License: T0-110229, (3) Original ITI Marks Memo No: 222840000025620, (4) Original Aadhar No: 2166 5991 0454, (5) Original Passport No: X6732866, (6) Original Bank Account Pass Book No: 34439280599, Lost on 11-01-2025 at Shamshabad area. If any found, please Call: 8712129928. NT-339009

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధ